# అంతర్రాష్ట్ర గంజాయి సప్లయర్ అరెస్ట్

**మరో ఇద్దరిపై కేసు నమోదు.. 62 కేజీల గంజాయి స్వాధీనం**



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి బ్యాగులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ సుభాష్ పాటిల్ తదితరులు

సైదాబాద్, జనవరి 19: అంతర్రాష్ట్ర గంజాయి సరఫరా చేసే పాత నేరస్తుడిని అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి 62 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని సౌత్ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ సుభాష్ పాటిల్ అన్నారు. ఆదివారం సాయంత్రం సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్‌కు చెందిన రాజు జాట్ అలియాస్ రాజు ప్రస్తుతం రామగుండంలో స్థిరపడ్డాడు. స్థానికంగా ఐస్‌క్రీం వ్యాపారం చేస్తూనే మరో వైపు గుట్టుచప్పుడు కాకుండా గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్నాడు. గంజాయి ఆర్డర్లు ఇచ్చిన వారి కోసం రాజు ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ గ్రామానికి చెందిన సుభాష్ అనే వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి తన కస్టమర్లకు అందిస్తున్నాడు. మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన కస్టమర్ పురుషోత్తం ఆర్డర్ నిమిత్తం రాజు ఒడిశాకు వెళ్లి సుభాష్ వద్ద 62 కేజీల గంజాయి తీసుకొచ్చాడు. శనివారం సాయంత్రం మహారాష్ట్రకు వెళ్లేందుకుగాను కాచిగూడ రైల్వేస్టేషన్‌కు పోవడానికి నల్గొండ చౌరస్తాలో ఆటో ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో సౌత్ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, చాదర్‌ఘాట్ పోలీసులు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో సౌత్ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, చాదర్‌ఘాట్ పోలీసులు పక్కా సమాచారంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తనిఖీ చేయగా.. 62 కేజీ గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనపర్చుకున్నారు. నిందితుడు పాత నేరస్తుడని, అతడిపై వైజాగ్‌లోని అనంతగిరి, ఖమ్మం జిల్లాలోని పాల్వంచ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదై, జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. ఈ సంఘటనలో ప్రమేయం ఉన్న ఒడిశాకు చెందిన సుభాష్, మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన పురుషోత్తంపై కేసు నమోదు చేశామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.15లక్షల 50వేల వరకు ఉంటుందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నామని తెలిపారు. మీడియా సమావేశంలో సౌత్ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ ఆదే శ్రీనివాస్‌రావు, సౌత్ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ టి.స్వామి, ఏసీపీలు శ్యాంసుందర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబు, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ కె.రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

- రెండు నెలలుగా 65 మిలియన్ యూనిట్ల డిమాండ్
- చలి తీవ్రత పెరిగినా.. తగ్గని విద్యుత్ డిమాండ్



సిటీబ్యూరో, జనవరి 19 (నమస్తే తెలంగాణ):సాధారణంగా చలికాలంలో విద్యుత్ వినియోగం తగ్గుతుంటుంది. కానీ ఇందుకు భిన్నంగా ఈసారి గ్రేటర్‌లో చలి ఎక్కువగానే ఉన్నా విద్యుత్ వినియోగం మాత్రం పెరుగుతూ ఉన్నది. 2023లో గ్రేటర్ వ్యాప్తంగా 50 నుంచి 55 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవగా.. గత రెండు నెలలుగా ప్రతిరోజూ 60–65 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవుతున్నది. 2023లో గ్రేటర్ పరిధిలో విద్యుత్ వినియోగం వార్షిక సగటు డిమాండ్ 2917 మెగావాట్ల నుంచి 2024లో 3218 మెగావాట్లకు పెరిగింది. వృద్ధి కూడా 10.18 శాతంగా నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా గత డిసెంబర్ 19నుంచి రోజూ గరిష్ఠ స్థాయిలో 257 మిలియన్ యూనిట్ల వినియోగమవుతోంది. 2023లో ఇదే సమయానికి 217 మి.యూ.లే ఉన్నది. రోజూ ఏకంగా 40 మిలియన్ యూనిట్ల డిమాండ్ పెరగడంతో డిస్కంలు అప్రమత్తమయినట్లు అధికారులు చెబుతున్నారు. ఒక్క గ్రేటర్‌లోనే గతం కంటే అదనంగా 200 మెగావాట్ల డిమాండ్ పెరిగింది. నగరంలో పారిశ్రామిక, గృహ వినియోగం వల్ల ఈ డిమాండ్ అధికమైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నగర పరిధిలో 2024 డిసెంబర్ నాటికి 62.92 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. 2023లో 60.26 లక్షలు ఉన్నాయి. సంవత్సర కాలంలో రెండు లక్షల కొత్త కనెక్షన్లు వచ్చాయి.

**ఆ నాలుగు నెలలు కీలకం..**

సాధారణంగా విద్యుత్ వినియోగం మార్చి నుంచి గణనీయంగా పెరుగుతున్నది. ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే నెలల్లో గరిష్ఠ స్థాయిలో వాడకం నమోదవుతున్నది. అయితే 2024 మార్చిలో వినియోగం 24.52 శాతం పెరుగుదల కనిపించగా, ఏప్రిల్‌లో 19.66 శాతం, మేలో 13.46 శాతం, జూలైలో 12.91 శాతం పెరుగుదల నమోదైంది. జూన్‌లో మాత్రం వినియోగం తగ్గింది. గత అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది వేసవికి డిస్కం కార్యాచరణ చేపట్టింది. గత రెండేళ్లలో 80 నుంచి 90 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదు కాగా.. ఈ సారి సెంచరీ దాటుతుందని అంచనా వేస్తున్నారు. గరిష్ఠ డిమాండ్ 5 వేల మెగావాట్లకు తగ్గట్లుగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. జనవరి చివరి వరకు అందుకు తగినట్లుగా పనులు పూర్తి చేయాలని సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ అధికారులను ఆదేశించినా ఇంకా పనుల్లో వేగం పుంజుకోలేదు. సాంకేతిక కారణాల వల్ల ఫిబ్రవరి మొదటి వారం వరకు పనులు పూర్తిచేస్తామని అధికారులు చెప్పారు. మరో వైపు గ్రేటర్లో విద్యుత్ వినియోగం పెరగడానికి గృహజ్యోతి పథకం కూడా కారణంగా అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ పరిధిలోని 10 సర్కిళ్లలో 10.5 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులున్నారు. వారిలో గతంలో ప్రతినెలా 100 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే లక్షల మంది కనెక్షన్‌దారులు గృహజ్యోతి అమలుతో ప్రతినెలా 140–160 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తున్నారు. మరికొన్నిచోట్ల 180 యూనిట్ల వరకు కరెంట్ వినియోగిస్తుండడంతో విద్యుత్ డిమాండ్ పెరిగింది. గ్రేటర్ పరిధిలోని పది సర్కిళ్లలో అత్యధికంగా సంగారెడ్డి సర్కిల్‌లో 2.13 లక్షల మంది, రాజేంద్రనగర్‌లో 1.33 లక్షలు, హబ్సిగూడ సర్కిల్‌లో 1.28 లక్షలు, మేడ్చల్ సర్కిల్లో 1.15 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉండగా.. వినియోగదారులు ఎక్కువగా ఉన్న సర్కిళ్లలో 2023 కంటే 2024లో 15–20శాతం విద్యుత్ డిమాండ్ పెరిగింది.

**గ్రేటర్‌లో జనవరి 6 నుంచి 10 వరకు చలి తీవ్రత, పెరిగిన విద్యుత్ వినియోగం**

| తేదీ | మెగావాట్లు | మిలియన్ యూనిట్లు | గరిష్ఠ ఉష్ణోగ్రతలు | కనిష్ఠ ఉష్ణోగ్రతలు |
|---|---|---|---|---|
| 06 | 3,146 | 58.80 | 29.5 డిగ్రీలు | 15.9 డిగ్రీలు |
| 07 | 3,271 | 60.07 | 29 డిగ్రీలు | 15 డిగ్రీలు |
| 08 | 3,242 | 60.01 | 28.6 డిగ్రీలు | 14 డిగ్రీలు |
| 09 | 3,250 | 59.06 | 26.6 డిగ్రీలు | 13.6 డిగ్రీలు |
| 10 | 3,261 | 60.49 | 27.3 డిగ్రీలు | 17.4 డిగ్రీలు |

**నగరంలో విద్యుత్ వినియోగం (సగటున)**

2023లో 59.18 మి.యూ.
2024లో 65.95 మి.యూ.

**విద్యుత్ వినియోగం గణాంకాల ప్రకారం చూస్తే..**

| | గరిష్ఠ (మి.యూ.) | గరిష్ఠ డిమాండ్ (మెగావాట్లు) |
|---|---|---|
| 2023లో - | 81.39 | 3756 |
| 2024లో - | 90.68 | 4352 |

# బార్ లైసెన్సుల పేరిట మోసం

**పోలీసుల అదుపులో నిందితుడు**

శేరిలింగంపల్లి, జనవరి 19: బార్ అండ్ రెస్టారెంట్ల లైసెన్సులు ఇప్పిస్తానని మోసాలకు పాల్పడిన నిందితుడిని రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనకు ప్రభుత్వ పెద్దలు, ఎక్సైజ్ అధికారులు బాగా తెలుసని చెబుతూ రాయదుర్గం పరిధిలో బార్ లైసెన్సుల అనుమతుల పేరిట ఇద్దరిని నమ్మించి రూ. 80 లక్షల కాజేసిన విషయం తెలిసిందే. కాగా, ఈ కేసులో ప్రధాన నిందితుడు కొండగల్‌కు చెందిన జీ.వెంకటపవన్‌తో పాటు ఎక్సైజ్ అధికారులుగా బాధితులతో మాట్లాడిన మరో ముగ్గురిని రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కొకాపేట ప్రాంతానికి చెందిన నాగార్జున, కొంపల్లి ప్రాంతానికి చెందిన ధర్మారెడ్డిలను వెంకటపవన్ నమ్మించి రూ. 80లక్షలు కాజేసి మోసగించడంతో బాధితులు రాయదుర్గం పోలీసులను శనివారం ఆశ్రయించిన విషయం విదితమే. ఈ మేరకు నిందితుడు వెంకటపవన్‌పై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆదివారం అతడితోపాటు కేసుతో సంబంధం ఉన్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# అదుపు తప్పి గుంతలో పడిన డీసీఎం వాహనం

**తప్పిన పెను ప్రమాదం**

**20 మందికి గాయాలు, 6 బైకులు ధ్వంసం**



ప్రమాదానికి కారణమైన డీసీఎం వ్యాన్



యశోదలో చికిత్స పొందుతున్న చందన

ఘట్‌కేసర్, జనవరి 19: ఘట్‌కేసర్ గట్టు మైసమ్మ జాతరలో అపశ్రుతి చోటుచేసుకున్నది. డీసీఎం వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో పడటంతో రోడ్డుపై నడుస్తున్న.. అందులో ప్రయాణిస్తున్న 20 మందికి తీవ్ర గాయాలు కాగా, ఆరు ద్విచక్రవాహనాలు ధ్వంసం అయ్యాయి. ఘట్‌కేసర్ అడ్మిన్ ఎస్సై బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ పట్టణంలోని బైపాసు రోడ్డు గట్టు మైసమ్మగుట్ట సమీపంలో నగరంలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన పోట్టొల్ల బాలయ్య కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి యాదగిరిగుట్ట దైవదర్శనానికి డీసీఎం(టీఎస్07 యుకే 3716) వ్యాన్‌లో వెళ్లి తిరిగి సాయంత్రం ఎన్టీఆర్‌నగర్‌కు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మైసమ్మగుట్ట జాతర ఉత్సవాలకు వచ్చిన భక్తులు, ప్రజలు రోడ్డుపై ఉండటంతో డీసీఎం డ్రైవర్ జంగయ్య చారి వ్యాన్‌ను ఆపేందుకు యత్నించగా బ్రేకులు పడలేదు. దీంతో డ్రైవర్ అప్రమత్తమై రోడ్డు పక్కన ఉన్న బైకులు, చెట్టును ఢీకొట్టి సర్వీస్ రోడ్డు వైపు మళ్లించగా.. అదుపు తప్పి వ్యాన్ గుంతలో పడింది. దీంతో రోడ్డు దాటుతున్న ఎదులాబాద్‌కు చెందిన మంజుల, చందన, విగ్నేష్, భవ్యశ్రీ, యశ్వంత్‌లతోపాటు వ్యాన్‌లోని రేణుక, మల్లమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో 13 మందికి గాయాలయ్యాయి. 6 ద్విచక్ర వాహనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. భయభ్రాంతులకు గురైన డ్రైవర్ అక్కడి నుంచి పరార్ అయ్యాడు. బాధితులను ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానలో ప్రథమ చికిత్స చేయించి నగరంలోని యశోద దవాఖానకు తరలించారు. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# బైక్‌ను ఢీకొట్టిన కారు

**భర్త మృతి, భార్యకు గాయాలు**

పోచారం, జనవరి 19: పోచారం పోలీస్‌స్టేషన్ వరంగల్ రోడ్డు అన్నోజిగూడ వద్ద ఆదివారం రాత్రి జరిగిన బైక్‌ను కారు ఢీకొట్టిన ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్యకు గాయాలయ్యాయి. పోచారం పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని ఆర్‌జీకేలో నివాసం ఉండే బత్తిన రేణుక(39), బత్తిన ఈశ్వర్(40) అనే భార్య భర్తలు బైక్ (ఏపీ 29 ఏజెడ్ 6177)పై వరంగల్ రోడ్డులోని నారపల్లి నుంచి అన్నోజిగూడ వైపు వస్తుండగా.. వెనుక నుంచి గుర్తు తెలియని కారు అతి వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై నుంచి భార్యభర్తలు కిందపడిపోగా.. భర్త తలకు తీవ్రగాయాలు కాగా, భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ భర్త మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఓం శివదుర్గా జ్యోతిష్యం**

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

**OLD AGE HOME**



★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-326937

**BUSINESS OFFER**

★ Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

**PLOT FOR SALE**



★ సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★ సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★ శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/– (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927

**HMDA PLOTS**

★ HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ|| డె|| స్పాట్ రిజి|| విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

**PLOTS & LANDS FOR SALE**

★ చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు "ఓపెన్ ప్లాట్లు" మరియు "వ్యవసాయ భూములు" అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

**LAND FOR SALE**

★ మన తెలంగాణలో కొల్లాపూర్–తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

**WANTED**

jobs Apply Now!

★ 60 సం||ల వారికి మాత్రమే, రియల్ ఎస్టేట్ రంగంలో భారత దేశంలోనే ప్రథమ స్థానంలో గల కార్పొరేషన్ కంపెనీలో మేనేజర్స్ కావలెను. నెలకు 2 Lkh, G.V.Reddy: 9491337309. NT-326644

**WANTED**

★ 500 Operators Female Vacancies in MNC Electronic Co. SSC, Sal: 15,000/- Walk in with Xerox SSC Memo, Adhar, 2 Photos & Bank A/c. SKSS # 209, SV Dharmakanta, 1st Floor, Opp: SBI Tukkuguda, Hyd. 7013243006 / 6309276070. NT-338998

**WANTED FOR SCHOOL**

★ SAGE SCHOOL (CBSE Nursery to XI), Uppal Road, Medipally. Requires Experienced Administrators, Front Office Executives, Student Counselors, Accountant, Passionate Teachers for all Classes & Subjects including Pre-primary, Art, Computer, Financial literacy, Entrepreneurship, French, Spanish. Attractive Salary. Walk-in-interview from 18/01/25 to 20/01/25 from 9 am to 3 pm. Ph: 9010802229/ 9010802228, hr@sageschool.edu.in NT-327460

**WANTED DRIVERS**

★ డ్రైవర్లు కావలెను. జీతం: 24,500/- + ప్రోత్సాహకాలు 15,000/– వరకు, 12 లక్షల వరకు ఆరోగ్య & ప్రమాద బీమా, 1,000 ముందస్తు చేరడం బోనస్, భోజనం మరియు వసతి కలదు. కాల్ చేయండి: 0404917099. NT-326950

**CHANGE OF NAME**

★ I, OBUL REDDY PRAMOD REDDY, R/o. F.No. 202,Sai Risra Enclave, Sri Balaji Layout, Gajularamaram, Medchal, Hyderabad, Telangana - 500055. My daughter OBUL REDDY NAINIKA REDDY is the holder of Passport No. [V9682875], Here by declare that I have Changed my Minor daughter name from OBUL REDDY RITIKA REDDY to OBUL REDDY NAINIKA REDDY NT-338996

★ I, Vasantha Kumari D/o Parishavedi W/o Shiva kumar Goreegattu aged: 46years Occ: House wife R/o 30-139/29 Laxmi nagar, Saptagiri colony, Neeredmet, Malkajgiri(M) Medchal(Dist) TS. Changed my name as *"G.LAVANYA"* NT-337387

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/- | Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777209 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | : 9182777126 | : 9182777204 | : 9182777205


# భర్త మందలింపు... మనస్థాపంతో భార్య బలవన్మరణం



రేణుకా మృతదేహం

జవహర్‌నగర్, జనవరి 19: ఇంటికి ఎందుకు ఆలస్యంగా వచ్చావని భర్త మందలించడంతో... మనస్థాపం చెందిన భార్య బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి రాజీవ్‌గాంధీనగర్‌లో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ రాజీవ్‌గాంధీనగర్‌లో వల్లెపు జగన్, భార్య రేణుక, ఐదేండ్ల లోపు కుమారుడు, కుమార్తెతో కలిసి నివసిస్తున్నారు. స్థానికంగా లిఫ్ట్‌క్రేన్ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. 2019లో పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకున్న జగన్, రేణుక దంపతులు అన్యోన్యంగా ఉండేవారు. ఈనెల 17న రేణుక(23) గాంధీ దవాఖానకు వెళ్లి ఆలస్యంగా ఇంటికి చేరుకున్నది. ఈ క్రమంలో ఎందుకు ఆలస్యంగా వచ్చావని రేణుకను భర్త జగన్ మందలించాడు. విషయం రేణుక తల్లిదండ్రులకు తెలియగా.. వెంటనే తల్లి కిష్టమ్మ వచ్చి కూతురు, అల్లుడికి సర్దిచెప్పి తిరిగి వెళ్లింది. మనస్థాపం చెందిన రేణుక ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. జగన్ తన అత్త అయిన కిష్టమ్మకు ఫోన్ చేసి రేణుక ఉరేసుకుని చనిపోయిందని తెలియజేశాడు. హుటాహుటినా తల్లిదండ్రులు వెళ్లి చూడగా.. అప్పటికే విగతజీవిగా కనిపించింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని గాంధీ దవాఖానకు తరలించారు. నా కూతురు ఆరోగ్య సమస్యలు, మరేదైనా కారణాలతో మరణించి ఉండొచ్చని రేణుక తల్లి కిష్టమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పత్తాలేని దోపిడీ దొంగలు..!

**దొంగలు వెళ్లిన రూట్లపై రాని స్పష్టత**

సిటీబ్యూరో, జనవరి 19 (నమస్తే తెలంగాణ): నగరం నడిబొడ్డున కాల్పులు చేసి పరారైన దోపిడీ దొంగలు పత్తా లేకుండా పోయారు. ఇంతకు నగరం దాటారా? హైదరాబాద్‌లోనే ఉన్నారా? ఏ రూట్‌లో సికింద్రాబాద్ నుంచి వెళ్లారు తదితర అంశాలపై పోలీసులకు ఇంకా స్పష్టత రావడంలేదు. కరుడుగట్టిన దోపిడీ దొంగలను పట్టుకోవడం కోసం నాలుగు రాష్ట్రాలకు చెందిన పోలీసులు రంగంలోకి దిగారు. అయినా దొంగలు వేసే ఎత్తులకు పోలీసులు చిత్తవుతున్నారు. ఈ కరుడుగట్టిన దొంగలను పట్టుకోవడంలో ఎక్కడ లోపముందనేది ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. సికింద్రాబాద్ తిరుమలగిరి వరకు రూట్‌ను గుర్తించిన పోలీసులు అటు నుంచి ఎటు పోయారనేదానిపై దృష్టి పెట్టారు. ఘటన జరిగిన నాలుగు రోజులవుతుంది.. ఇప్పటి వరకు నిందితుల ఆచూకీని గుర్తించడంలో పోలీసులు విఫలమయ్యారా? నిందితులు ఆచూకీ లభించినా వాళ్లను ట్రేస్ చేయలేకపోతున్నారా? అనేవి సందేహంగా ఉన్నాయి. ఎలాంటి కేసునైనా సునాయసంగా హైదరాబాద్ పోలీసులు ఛేదిస్తారనే పేరు దేశ వ్యాప్తంగా ఉంది. అలాంటిది ఇప్పుడు అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపి పరారైన బీహార్ గ్యాంగ్‌గా అనుమానిస్తున్న ముఠాను పట్టుకోలేకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బీహార్‌లోనూ అనుమానితుల ఇంటికి పోలీసులు వెళ్లారు.. అయితే దోపిడీ చేసిన ముఠాకు, అక్కడి ముఠాకు సంబంధం లేదని తేలినట్లు సమాచారం. ఒకటే కాకుండా మరిన్ని ముఠాల్లోని సభ్యులై ఉండే అవకాశాలుండటంతో భిన్న కోణాలలో పోలీసుల బృందాలు గాలింపు జరుపుతున్నాయి.

# అంతర్జాతీయ స్విమ్మర్ గంధం విక్టోరియా రికార్డు



ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా చేరుకున్న అంతర్జాతీయ స్విమ్మర్ గంధం విక్టోరియా, సీఫెన్‌కుమార్ తదితరులు

కాచిగూడ, జనవరి 19: నగరంలోని బర్కత్‌పుర ప్రాంతానికి చెందిన అంతర్జాతీయ స్విమ్మర్ గంధం క్వీని విక్టోరియా ఓపెన్ వాటర్ స్విమ్మింగ్‌లో సరికొత్త రికార్డు నెలకొల్పింది. స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, మహారాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ అనుమతితో ఆదివారం తన కుమారుడు సీఫెన్‌కుమార్‌తో కలిసి అరేబియా సముద్రంలోని మాండ్వా జట్ నుంచి ముంబై గేట్‌వే ఇండియా వరకు ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ చేసి సరికొత్త రికార్డు నెలకొల్పారు. అరేబియా సముద్రం మాండ్వా జట్ వద్ద ఉదయం 7 గంటల 36 నిమిషాలకు ఈ ఇద్దరు ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 2 గంటల 37 నిమిషాలకు ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా చేరుకొని ఈ రికార్డు నెలకొల్పారు. అరేబియా సముద్రంలో 17 కిలో మీటర్ల దూరాన్ని ఈ ఇద్దరు ఏడు గంటల ఒక్క నిమిషం వ్యవధిలో గమ్యస్థానం చేరుకున్నారు. ఈ సందర్భంగా స్విమ్మర్ క్వీని విక్టోరియా మాట్లాడుతూ.. సప్త సముద్రాలను తన కుమారునితో ఈదడమే లక్ష్యమని తెలిపారు.

# మైనింగ్ కంపెనీలో డిటోనేటర్లు స్వాధీనం

కడ్తాల్, జనవరి 19: అనుమతులు లేకుండా మైనింగ్‌లో డిటోనేటర్లు ఉంచిన మైనింగ్ నిర్వాహకులపై కేసు నమోదైన ఘటన శనివారం రాత్రి కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శివప్రసాద్ తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామ శివారులో సర్వే నం.82లో ఐదెకరాల భూమిలో మైనింగ్ నిర్వహిస్తున్నారు. మైనింగ్ కంపెనీలో డిటోనేటర్లు ఉన్నాయనే సమాచారంతో శనివారం రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. షెడ్డులోని ఓ బ్యాగులో 13 కట్టల పేలుడు పదార్థాలు(డిటోనేటర్లు) ఉన్నట్లు గుర్తించినట్లు సీఐ తెలిపారు. మైనింగ్ కంపెనీ సూపర్‌వైజర్ నీలి శంకర్‌ను పోలీసులు విచారించగా, రాజేందర్ 2023లో మైనింగ్‌లో బ్లాస్టింగ్ చేసేందుకు యజమానితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. రెండ్రోజుల క్రితం పేలుడు పదార్థాలను కంపెనీలోకి తెచ్చారు. నిల్వ చేయడానికి అనుమతులు లేకపోవడంతో ఎస్సై పంచనామా నిర్వహించారు.శంకర్‌తోపాటు బ్లాస్టింగ్ లీజుదారుడు రాజేందర్, మైనింగ్ కంపెనీ యజమాని అశ్విని, కేర్ టేకర్ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. శంకర్‌ను అరెస్ట్ చేసి చంచల్‌గూడ జైలుకు తరలించామని, మిగతా ముగ్గురు పరారీలో ఉన్నట్లు సీఐ వివరించారు.

# మైనర్లను పనిలో పెట్టుకుంటే కేసులు తప్పవు

కడ్తాల్, జనవరి 19:మైనర్లను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ శివప్రసాద్ హెచ్చరించారు. మండల కేంద్రం సమీపంలో సుధీర్‌రెడ్డికి చెందిన పౌల్ట్రీ ఫాంలో, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాలుడు(16) కొన్ని నెలలుగా లేబర్‌గా పని చేస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం రాత్రి కడ్తాల్ పోలీసులు, షాద్‌నగర్ షీటీం సంయుక్తాధ్వర్యంలో పౌల్ట్రీ ఫాంపై దాడి చేసినట్లు సీఐ తెలిపారు.

# విద్యతోనే సమాజంలో మార్పు



విశ్వ విద్యాలయం వైస్ చాన్స్‌లర్‌గా నియమితులైన జీ.ఎన్.శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న చలకాని వెంకట్ యాదవ్, సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

చిక్కడపల్లి, జనవరి19: విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యాభివృద్ధికి విద్యావంతులైన ప్రతిఒక్కరూ చేయూతనందించేందుకు కృషి చేయాలని పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్ యాదవ్ అన్నారు. యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి అవగాహన తరగతులు నిర్వహించారు. యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్‌గా నియమితులైన జీఎన్ శ్రీనివాస్ యాదవ్‌కు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, చలకాని వెంకట్ యాదవ్ తదితరులు జీఎన్.జి.ఎన్.శ్రీనివాస్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వరంగల్ కుడా మాజీ చైర్మన్ సంగం రెడ్డిసుందర్‌రాజ్ యాదవ్, పరిశ్రమ శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ముక్కమాల వెంకన్నయాదవ్, అఖిల భారత యాదవ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్, మన్మోహన్ యాదవ్, ఆర్ఎన్ గౌతమ్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, నాగ సీతారాములు, డాక్టర్ నాగరాజు యాదవ్, డాక్టర్ రమాదేవి యాదవ్, మహేశ్వరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ భూ సేకరణను నిలిపివేయాలి

**సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రాంచందర్, రైతులు**



అగర్‌మియగూడలో మాట్లాడుతున్న సీపీఎం పార్టీ నాయకులు, రైతులు

కందుకూరు, జనవరి 19: రాష్ట్ర ప్రభుత్వం ఫోర్త్ సిటీ రోడ్డు వసతి గురించి చేపడుతున్న భూసేకరణను నిలిపివేయాలని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రాంచందర్ కోరారు. బాధిత రైతుల పక్షాన శనివారం అగర్‌మియగూడలో రైతులతో సమావేశం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ, రైతులను భయభ్రాంతులకు గురిచేసి భూములను లాక్కొంటుందని పేర్కొన్నారు. రైతుల పక్షాన ఉంటూ ఎంతటి త్యాగానికైన సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అమాయక రైతుల పొట్టకొట్టవద్దని కోరారు. బడాబాబుల కోసం ఫోర్త్ సిటీ ఏర్పాటు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఫోర్త్ సిటీలోకి వెళ్లడానికి ఎన్నో ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని సూచించారు. గతంలో ఏర్పాటు చేసిన రోడ్డులో వసతులు కల్పించి వెళ్లాలని డిమాండ్ చేశారు. రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేరని వారు తెలిపారు. భూమికి భూమే ఇస్తే తప్పా, రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేరని, ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. భూములను నమ్ముకొని జీవిస్తున్న రైతుల పొట్ట కొట్టవద్దని కోరారు. మార్కెట్ ధర ఇస్తే తప్పా, భూములు ఇవ్వరని స్పష్టం చేశారు. రైతులకు తమ పార్టీ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. రైతుల పట్ల రేవంత్ రెడ్డి సర్కారు ఎందుకు మొండిగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల సీపీఎం కార్యదర్శి బుట్టి బాలరాజు, లేమూరు మాజీ సర్పంచ్ డిల్లీ గణేశ్ ముదిరాజ్, రైతులు ద్యాసాని సుధాకర్ రెడ్డి, పాండు రంగారెడ్డి, నారాయణ, ఐలయ్య, కొంగర ప్రశాంత్ రెడ్డి, రాజు, అనూరాధ, కృష్ణవేణి, పామయ్య, తిరుపతయ్య, రాములు, వీరయ్య, జంగయ్య, నారాయణ, రాములు పాల్గొన్నారు.


**NATIONAL CONSUMER DISPUTES REDRESSAL COMMISSION GOVT. OF INDIA**

(Constituted Under the Consumer Protection Act, 1986)

Telephone No. 24608735, 24608756
Email: fa.ncdrc@gmail.com

Upbhokta Nyay Bhawan 'F' Block, GPO Complex, INA, NEW DELHI-110 023

**First Appeal No. 484/2023**

WITH

IA/5487/2023, IA/2375/2024, IA/2376/2024, IA/2377/2024, IA/2378/2024, IA/16722/2024, IA/16723/2024

(Against the order dated 03 Jan 2023 in Complaint Number 71/2016 of the State Commission Telangana)

R. VIJAY KUMAR ...Petitioner/Appellant

Versus

SERENITY FOUNDATION & 3 ORS. ...Opposite Party/Respondent(s)

TO

| | |
|---|---|
| 1. SERENITY FOUNDATION, REP. BY ITS TRUSSTEE, SHRI MAHMOOD ALI S/o. LATE SHRI SAIK MADAR SAHEB, R/o. 10-5/2/1/8, FIRST FOOR, MAHESHWARI COMPLEX, MASABTANK, HDERABAD-28 | 2. SERENITY FOUNDATION, 2. REP. BY ITS TRUSTEE, SMT. VIMALA MAHMOOD ALI W/o. SHRI MAHAMOOD ALI R/o. 10-5/2/1/8, FIRST FLOOR, MAHESHWARI COMPLES, MASABTANK, HYDERABAD-28 |
| 3. SERENITY FOUNDATION, REP. BY ITS TRUSTEE SHRI BASANT ADUKIA S/o. PRAHIADARI ADUKIA R/o. SADGURU APARTMENTS 142, PG ROAD, SECUNDERABAD. | 4 MR. SUJAL VAIDYA, R/o. P.No. 71, FLAT No. 102, G2, GRACE RESIDENCE, RK PURAM, NEAR VINAYAKA TEMPLE, NEREDMET, HYDERABAD-58 |
| 5. MRS. NANDINI VAIDYA, R/o. P.No. 71, FLAT No. 102, G2 GRACE RESIDENCE, RK PURAM, NEAR VINAYAKA TEMPLE, NEREDMET, HYDERABAD-58 | 6. DR. A RAHUL CATER, MBBS, DPM, PSYCHIATRIST, SERENITY FOUNDATION, 157/6 APVHA PREMISES, NEAR DIAMOND POINT SECUNDERABAD-500009 |
| 7. MR. P. VIJAYAN, S/o. LATE K. NARAYANAN COUNCILOR, SERENITY FOUNDATION, 157/6, APVHA PREMISES, NEAR DIAMOND POINT, SECUNDERABAD-500009 | |

**NOTICE**

**WHEREAS** in the **First Appeal No. 484/2023** filed against the order Date 03/01/2023 in **Consumer Complaint No. 71/2006** arising out of the Order of the State Commission, HYDERABAD, you have been arayed as Respondents

**AND WHEREAS hearing notice sent to Respondents by registered post has been received back with postal remark Address Left".**

**NOW, THEREFORE, TAKE NOTICE** through this publication to appear before this Hon'ble Commission in person or through your Counsel/ Authorized Representative on **12.02.2025** failing which the appeal will be disposed of on merits in your absence.

Dated this New Delhi the 16th January, **2025**

**Sd/- ASSISTANT REGISTRAR**